



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 345 | ఆగస్టు 16 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





**మన దునియా,వరంగల్:ఆగస్టు 15**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వరంగల్ జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను గుర్తించి రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అయితే ఈసారి ప్రశంసా పత్రాల ఎంపికలో కొన్ని శాఖలకు తగిన ప్రాధాన్యం దక్కలేదనే ఆవేదన ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

103 మందికి ప్రశంసా పత్రాలు..

(మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీ ఎర్రకోటలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి నివాళులు..**
**ఎర్రకోటపై జాతీయ జెండా ఆవిష్కరణ**

**మన దునియా,ఢిల్లీ:ఆగస్టు15**

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత రాజ్‌ఘాట్‌కు చేరుకుని జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.అనంతరం చారిత్రక ఎర్రకోటకు చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. ఎర్రకోట వద్ద గౌరవ వందనం స్వీకరించిన ప్రధాని.. జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఎర్రకోటపై వరుసగా 13వసారి జాతీయ జెండాను



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకాని రాహుల్ గాంధీ, ఖర్గే!

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 15**

ఢిల్లీలోని ఎర్రకోట వేదికగా శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దూరంగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అధికారికంగా జరిగిన ఈ జాతీయ



(మిగతా 2వ పేజీలో..)

## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ: మంత్రి ఉత్తమ్

**అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన**

**ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ**

**స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ

(మిగతా 2వ పేజీలో..)



## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం: సీఎం రేవంత్

**గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య**

**దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన**

**తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి**

**రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య**

**బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు**

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకాని రాహుల్ గాంధీ, ఖర్గే!

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేతలు ఇద్దరూ హాజరుకాకపోవడం వరుసగా ఇది రెండో ఏడాది కావడం గమనార్హం. అధికారిక ప్రోటోకాల్ ప్రకారం.. టేబుల్ ఆఫ్ ప్రిసిడెన్స్ ఆధారంగా రాహుల్ గాంధీకి సీటింగ్ కేటాయిస్తామని రక్షణ శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఆయన ఈ వేడుకలకు హాజరుకాలేదు. రాష్ట్రపతి సచివాలయం జారీ చేసిన వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్ ప్రకారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదా కేంద్ర కేబినెట్ మంత్రి హోదాతో సమానంగా ఉంటుంది. అయితే, 2024 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాహుల్ గాంధీకి ఐదో వరుసలో సీటు కేటాయించడంపై చెలరేగిన వివాదమే ఈ గైర్హాజరుకు ప్రధాన కారణమని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గతంలో 2024లో కేబినెట్ హోదా ఉన్న ప్రతిపక్ష నేతను ఐదో వరుసలో కూర్చోబెట్టడం ద్వారా ప్రభుత్వం ఎల్‌ఓపీ హోదాను అవమానించిందని, అధికార పక్షం చిన్నచూపు చూపిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. అయితే ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఆ విధంగా సీట్లు కేటాయించాల్సి వచ్చిందని రక్షణ శాఖ వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, 2025లోనూ అలాగే తాజాగా 2026లోనూ ఖర్గే, రాహుల్ గాంధీ ఎర్రకోట వేడుకలకు గైర్హాజరయ్యారు. అంతేకాకుండా ఈ ఏడాది జనవరిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లోనూ తమను మూడో వరుసలో కూర్చోబెట్టడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్ర మరియు అధికారిక వేడుకల్లో సీటింగ్ ఏర్పాట్లు పూర్తిగా రాజ్యాంగబద్ధమైన హోదాలు, 'టేబుల్ ఆఫ్ ప్రిసిడెన్స్' నిబంధనల ప్రకారమే జరుగుతాయని, రాజకీయ అనుబంధాల ఆధారంగా కాదని రక్షణ శాఖ స్పష్టం చేస్తూ వస్తోంది. జాతీయ వేడుకల్లో తమ నేతల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ వర్గాలు నిరసన వ్యక్తం చేస్తూనే ఉండటం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

## ఢిల్లీ ఎర్రకోటలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


(మొదటి పేజీ తరువాయి)

ఎగురవేసిన ప్రధాని మోదీ.. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ గీతం 'జనగణమన'తో ఎర్రకోట ప్రాంగణం మార్మోగింది. వేడుకల్లో భాగంగా భారత వాయుసేనకు చెందిన హెలికాప్టర్ల ద్వారా ఎర్రకోటపై పూలవర్షం కురిపించారు. ఈ దృశ్యం వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎర్రకోట పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న వేడుకలకు ఢిల్లీలోని ఎర్రకోట ప్రధాన వేదికగా నిలిచింది.

## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ: మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# పంద్రాగస్టు ప్రశంసా పత్రాలు.. కష్టపడిన వారికి గుర్తింపు ఏదీ?

**పోలీసులకే సగం?**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఈసారి మొత్తం 103 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో దాదాపు సగం మంది వరకు పోలీసు శాఖకు చెందిన వారే ఉన్నట్లు ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పెద్ద సంఖ్యలో గుర్తించడం పట్ల అభ్యంతరం లేకపోయినా.. మిగిలిన శాఖల్లో కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా అదే స్థాయిలో ప్రాతినిధ్యం కల్పించి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రశంసా పత్రం.. చిన్న గుర్తింపు కాదు**

ప్రశంసా పత్రం వల్ల ఉద్యోగికి ఎలాంటి అదనపు ఆర్థిక ప్రయోజనం, ఇంక్రిమెంట్ లభించదు. అయినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందుకునే ఆ గుర్తింపు ఉద్యోగికి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. తాను చేస్తున్న పనిని ప్రభుత్వం, అధికారులు గుర్తించారనే భావన కలుగుతుంది. దీంతో మరింత అంకితభావంతో పనిచేయాలనే స్ఫూర్తి పెరుగుతుంది.

**ఎస్ఐఆర్‌లో రాత్రింబవళ్లు..**

ఇటీవల రెవెన్యూ శాఖలో ఎస్ఐఆర్ ప్రక్రియ సందర్భంగా పలువురు ఉద్యోగులు రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ తీవ్రంగా శ్రమించారు. అదనపు పనిభారం ఉన్నప్పటికీ అప్పగించిన బాధ్యతలను పూర్తి చేసేందుకు కష్టపడ్డారు. అలాంటి వారిలో కొందరినైనా గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలతో సత్కరించి ఉంటే మరింత ఉత్సాహం కలిగేదని ఉద్యోగులు చెబుతున్నారు.

**బీఎల్ఓల సేవల సంగతేంటి?**

ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరించే బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) కూడా క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తుంటారు. ఓటర్ల జాబితా సవరణలు, ఇంటింటి పరిశీలన, ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు తదితర పనుల్లో వీరి పాత్ర కీలకం. అదనపు పని భారం ఉన్నప్పటికీ విధులు నిర్వర్తిస్తున్న బీఎల్ఓల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేస్తే బాగుండేదని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

**అంగన్వాడీలను కూడా గుర్తిస్తే బాగుండు..**

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తల్లో ఉత్తమంగా పనిచేస్తున్న వారిని గుర్తించి ప్రశంసా పత్రాలతో సత్కరిస్తే వారికి మరింత ప్రోత్సాహం లభించేదని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

**కొన్ని శాఖల్లో గుర్తింపు.. మరికొన్నింటిలో నిరాశ**

పోలీసు శాఖకు చెందిన సిబ్బందికి పెద్ద సంఖ్యలో ప్రశంసా పత్రాలు దక్కగా.. మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తమ కృషికి తగ్గ స్థాయిలో గుర్తింపు లభించలేదనే ఆవేదన కొందరిలో కనిపిస్తోంది. అన్ని శాఖల నుంచి సమాన ప్రాతినిధ్యంతో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారా? లేక కొన్ని శాఖలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారా? అనే చర్చ ఉద్యోగ వర్గాల్లో సాగుతోంది.

**ఎంపిక ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలి**

ఉత్తమ ఉద్యోగుల ఎంపికకు నిర్దిష్ట ప్రమాణాలు ఉంటే వాటి ఆధారంగానే ఎంపిక జరిగిందా? కొన్ని శాఖల్లో ఎంపిక ప్రక్రియ జరగలేదా? అర్హులైన వారిని పరిగణనలోకి తీసుకోలేదా? అనే సందేహాలు ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రశంసా పత్రాల ఎంపిక ప్రక్రియపై జిల్లా ఉన్నతాధికారులు స్పష్టత ఇస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.

**కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు అవసరం**

ప్రభుత్వ వ్యవస్థలో కింది స్థాయి ఉద్యోగులే ప్రజలకు నేరుగా సేవలు అందిస్తుంటారు. బీఎల్ఓలు, అంగన్వాడీ సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల క్షేత్రస్థాయి ఉద్యోగులు కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారు. పోలీసు శాఖ మాదిరిగానే వీరి సేవలను కూడా గుర్తించి తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే ఉద్యోగుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుంది. ప్రశంసా పత్రం కోసం ఉద్యోగులు కోరేది పెద్ద ప్రయోజనం కాదు.. తమ కష్టాన్ని అధికారులు గుర్తించారనే ఒక చిన్న భరోసా మాత్రమే. 103 మందిలో దాదాపు సగం మంది పోలీసు శాఖకు చెందిన వారే ఉన్న నేపథ్యంలో.. మిగిలిన శాఖల్లో కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటే, భవిష్యత్తులో ప్రతి ఉద్యోగి మరింత ఉత్సాహంగా పనిచేసే వాతావరణం ఏర్పడుతుందని ఉద్యోగ వర్గాలు ఆశిస్తున్నాయి.

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# జిఎం కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మన దునియా, ఆగస్ట్ 15,మంచిర్యాల జిల్లా**



మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవాసమితి అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డ్స్ (ఎస్ అండ్ పిసి) ప్రదర్శించిన ప్లటూన్ వందనాన్ని జిఎం స్వీకరించారు.?ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులకు, అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, మహిళా సిబ్బందికి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ప్రాణత్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో పుట్టడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు.దక్షిణ భారతదేశంలో వెలుగులు నింపుతున్న సింగరేణి, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల పవర్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా చేస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.అంతేకాకుండా డైవర్సిఫికేషన్ ప్రక్రియలో భాగంగా సింగరేణి విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి కూడా విజయవంతంగా అడుగుపెట్టింది.సిఅండ్ ఎం డి డైరెక్టర్ల మార్గదర్శకత్వంలో, అందరం సమిష్టి కృషితో రక్షణతో



కూడిన ఉత్పత్తి సాధిస్తే సింగరేణిని దేశంలోనే నంబర్ వన్ సంస్థగా నిలబెట్టవచ్చని పిలుపునిచ్చారు.రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) ను అతిత్వరలోనే ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. దీనికి సహకరించిన ఎస్టేట్స్, ఫారెస్ట్, సర్వే విభాగాల అధికారులను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో ప్రతిభ కనబరిచిన 11 మంది ఉత్తమ ఉద్యోగులను జిఎం చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం సింగరేణి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక బృంద నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎమ్ఓఏఐ అధ్యక్షులు ఎస్. రమేష్, డిజిఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కెకె ఏజెంట్ ఖధీర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, ఏరియా గనుల, విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో సంక్షేమం--అభివృద్ధికి పెద్దపీట







- **ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు లేదు**
- **స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులతో పారదర్శక పాలనకు శ్రీకారం**
- **గత పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పాలన చేస్తోంది**
- **అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్నాం: ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

మోపాల్ మండలం బోర్గాం గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డుల పంపిణీ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్ నుంచి ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిజామాబాద్ నగరంలోని భూమా రెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ మరియు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డా. . భూపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు.అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి.. తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల సంక్షేమానికి రైతు భరోసా, మహిళలు, కుటుంబాలకు అండగా కళ్యాణ లక్ష్మి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం, వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు.గత పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డుల జారీపై తగిన దృష్టి పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని భూపతి రెడ్డి అన్నారు. తాజాగా డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువస్తున్నామని తెలిపారు.స్మార్ట్ కార్డుల వల్ల లబ్ధిదారులకు రేషన్ పొందడంలో మరింత సౌలభ్యం కలుగుతుందని, ఎక్కడి నుంచి అయినా స్మార్ట్ కార్డు ద్వారా రేషన్ తీసుకునే అవకాశం ఉండటం వల్ల వలసలు, ఇతర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగించడం ద్వారా నకిలీ కార్డులు, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందించే దిశగా చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆహార భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంక్షేమం అనేది కేవలం ప్రకటనల్లో కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజాపాలనలో మరో కీలక ముందడుగు పడిందన్నారు. సాంకేతికత ఆధారిత పాలన ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సరళంగా, పారదర్శకంగా ప్రజలకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.2047 నాటికి రైజింగ్ తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని భూపతి రెడ్డి అన్నారు. సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఉపాధి, ప్రజా సేవల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రజల కోసం ఎవరు పనిచేస్తున్నారు? ఎవరు ప్రజల పక్షాన నిలుస్తున్నారు? అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉంటుందని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ. ఇన్చార్జి కలెక్టర్ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితర పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపాల్ ఎమ్మార్వో రేఖ జిపిఓల కమ్మర్పల్లి కొమ్ము అశోక్,, జిపిఓ,జొన్నం సంతోష్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకవిష్కరణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాది పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ అద్వయ్యంలో నగరం లోని సరస్వతి నగర్ లో గల కార్యాలయం వద్ద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ఎందరో మానీయుల ఉద్యమ ప్రాణ త్యాగ ఫలితం గా సాధించిన బ్రిటిష్ వలస వాదుల నుండి స్వతంత్రని సాధించి నేడు స్వచ జీవనాన్ని గడుపుతున్నామని దేశ సార్వభౌమత్వానికి సవాలు గా మారిన పాక్ ప్రేరేపిత తీవ్ర వాదాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టిందని సైన్యం ధైర్య సాహసం అభినందనీయం నేటి యువత దేశ భక్తుతో దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలన్నారు కార్యక్రమం లో పరిషత్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేధార్ పడిగేల వెంకటేశ్వర్ సి సాయిరెడ్డి నారాయణదాస్ సుదర్శన్ రెడ్డి ఎర్రం విగ్నేష్ జయసింహ పూపాల విజయ్ పిండం రాజు ఉదయ్ కృష్ణ గోవర్ధన్ ప్రభాకర్ హనుమంత్ రెడ్డి సింగం అంజలి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు!

**ఎస్సై సందీప్ కుమార్!**

**మన దునియా,మంథని:ఆగస్టు 15**



మంథని లో సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని కాంట్రాక్టర్లను, ప్రభుత్వ అధికారుల ను,షాపుల యజమా నులను, గత కొంత కాలంగా బెదిరింపు లకు,అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్నా రని ఆరోపణలు ఎదు ర్కొంటున్న నాయిని సంతోష్, అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుడు, నిత్యం నిఘా దినపత్రిక ఆర్‌సీ రిపోర్టర్ ఏగోలపు సంతోష్‌పై దాడి చేసిన ఘటనపై నాయిని సంతోష్‌పై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ సందీప్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్బు సభ్యుడు నిత్యం నిఘా దినపత్రిక ఆర్సి రిపోర్టర్ ఏ గోలపు సంతోష్ గౌడ్,పైన శుక్రవారం సాయంత్రం నాయిని సంతోష్ అనే వ్యక్తి దాడి చేసినట్లు రుజువు కావడంతో నాయిని సంతోష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్, తెలిపారు. మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ ఘటన జరిగినట్లు ఎస్ఐ తెలిపారు. సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నా రు. నాయిని సంతోష్, అనే వ్యక్తి మంథని పట్టణంలోని ఎమ్మార్వో కార్యాల యం వద్ద తనను అడ్డుకుని చెప్పుతో దాడి చేయడంతో పాటు.... మోటార్‌సైకిల్‌లో దాచిన ఇనుపరాడ్ ను బయటకు తీసి దాడి చేసేందుకు ప్రయత్నించాడని సంతోష్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నంబర్ 188/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సందీప్ కుమా ర్ వెల్లడించారు. 126(2), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు తెలిపారు.

# కుక్క మూత్ర విసర్జన వివాదం.. యువకుడి దారుణ హత్య

**మన దునియా,ఖమ్మం:ఆగస్టు 15**



ఖమ్మం నగరంలో పెంపుడు కుక్క మూత్ర విసర్జన విషయంలో తలపెట్టిన వివాదం ఒక యువకుడి ప్రాణం తీసింది. గురువారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.ఉండేటి శ్రీనాథ్ (23), డెకరేషన్ పనులు చేస్తూ రంగనాయకుల గుట్టలో నివాసం ఉంటున్నాడు. గురువారం అర్ధరాత్రి శ్రీనాథ్ తన స్నేహితుడు వీరేశ్‌తో కలసి ఆటోలో కూర్చుని ఉన్న సమయంలో, స్థానిక యువకుడు వేముల మధు తన పెంపుడు కుక్కను బయటకు తీసుకొచ్చాడు. ఆ కుక్క శ్రీనాథ్ కూర్చున్న ఆటో వద్ద మూత్ర విసర్జన చేయడంతో మధు, శ్రీనాథ్‌ల మధ్య గొడవ ప్రారంభమైంది.గొడవ తీవ్రం కావడంతో మధు తన ఇంట్లోకి వెళ్ళి కత్తి తీసుకొచ్చి శ్రీనాథ్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనాథ్ అక్కడికక్కడే కుప్పకూలిపోగా, ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఖమ్మం త్రీటౌన్ సీఐ మోహన్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

**వరంగల్ మార్కెటింగ్ అధికారిణి సురేఖ దుర్మరణం**

**మన దునియా,ములుగు జిల్లా:ఆగస్టు 15**



ములుగు జిల్లాలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారిణి డిఎంఓ కె. సురేఖ దుర్మరణం చెందారు.తాడ్వాయి--పస్రా మధ్య ఆమె ప్రయాణిస్తున్న కారును లారీ బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారులో ప్రయాణిస్తున్న సురేఖతో పాటు మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.సురేఖ కుటుంబంలో వరుస విషాదాలు చోటుచేసుకున్నాయి. గతంలో భర్త, కుమారుడిని కోల్పోయిన విషాదం నుంచి కుటుంబ సభ్యులు కోలుకోకముందే ఆమె కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బంధువులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.సురేఖ గతంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారిణిగా కూడా సేవలందించారు. ఆమె ఆకస్మిక మృతితో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. అధికారులు, సిబ్బంది ఆమె మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మొక్కలు నాటిన విద్యుత్ సిబ్బంది

మన దునియా, ఆగస్ట్ 15,మంచిర్యాల జిల్లా



దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని అందుగుల పేట 33/11 కెవి సబ్ స్టేషన్ లో జాతీయ పతాకావిష్కరణ అనంతరం సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ సిబ్బంది మొక్కలు నాటారు. దేశభక్తిని చాటుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విద్యుత్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) బి శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాన్ని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఒక మొక్క – ఒక జీవితం అనే నినాదంతో మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ప్రజలందరూ ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కనీసం ఒక మొక్కనైనా నాటాలని స్వాతంత్ర్యం తెచ్చిన వారిని గుర్తుచేసుకుంటూ భావితరాలకు పచ్చని భవిష్యత్ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సుదేష్ణ, లైన్ మెన్ (ఎల్ఎం) ఎండి ఖాజా ఆలీ, అసిస్టెంట్ లైన్ మెన్ (ఏఎల్ఎం) లు ఆంజనేయులు, కబీర్ దాస్, సురేష్, నరేష్ లు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

మన దునియా, ఆగస్ట్ 15,మంచిర్యాల జిల్లా



80వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శనివారం రామన్ కాలనీ సింగరేణి హై స్కూల్ ముందు దొరల బంగ్లా ప్రాంతంలో జెండాలు ఎగరవేసి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జాతీయ జెండాను ఎగురవేసిన చెన్నూరు నియోజవర్గం ఇంచార్జ్ బి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా చెన్నూరు ప్రాంత ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి బానిస సంకెళ్ల నుండి. విముక్తులను చేసి స్వతంత్రంలో పోరాడిన ప్రాణాలు విడిచి మనకు స్వేచ్ఛ స్వసంత్రం కల్పించినటువంటి మహనీయులకు స్మరించుకుంటూ జనగణమన గేయం ఆలపించి స్వీట్లు పంపిణీ చేసిన సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్, రాష్ట్ర మహిళా ఎండి షరీఫ, పట్టణ మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య,మున్సిపల్ మేకల సుగుణ,ఇంచార్జి కోడి వారి కవిత, పట్టణ ఉపాధ్యక్షులు కరిడే తిరుపతి, సత్యనారాయణ యువత నాయకులు చోటు, బొబ్బరి భాగ్య, కోడిపెల్లి రాజయ్య,పారుపల్లి శీను, పార్వతమ్మ,సువర్ణ, నరసమ్మ, రమ,స్వప్న, జ్యోతి, ఉమా, సౌమ్య, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బైక్ రైడింగ్ ఆకతాయిలకు వార్నింగ్:- ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు

మన దునియా,గద్వాల:ఆగస్టు 15




గద్వాల: –స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రోడ్లపై యువకులు చేసే విన్యాసాలు, ట్రిపుల్ డ్రైవింగ్, మరియు ప్రమాదకర బైక్ రైడింగ్‌లు చేస్తున్న ఆకతాయిలకు ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తీవ్ర హెచ్చరికలు మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ సిఐ కార్యాలయంలో యువకులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై.రోడ్లపై ప్రమాదకర స్టంట్లు, రేసింగ్‌లు బైక్ రైడింగ్ మరియు వేగంగా వెళ్లే వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఇలాంటి మరి ఒకసారి చేస్తే కఠిన చర్యలతో పాటు జైలు పంపడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై తెలియజేశారు.

## దేశం కొత్త సంకల్పంతో ముందుకెళ్తుంది: మోదీ

మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, దేశం కొత్త సంకల్పంతో ముందకెళు ్తందని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతుందని, ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్ర్యమని అన్నారు. తొలిసారి ఎర్రకోట వద్ద వందేమాతరం ఆలపించామని, ఇది మన సంకల్పం, కలలు సాకారమవుతున్నాయని సూచిస్తుందని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని, పెద్ద కలలు సాకారం చేసుకోవడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# చంద్రుపట్లలో భారీ వర్షానికి ఇంటి గోడ కూలి పెను ప్రమాదం తప్పింది







### 60 వేల రూపాయల నష్టపరిహారం జరిగిందన్ని అంటున్న బాధితులు

మన దునియా వాజేడు, ఆగస్ట్ 15

వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామంలోని శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఇంటి గోడ కూలడంతో ఇంట్లోనే బీరువా డబల్ కాట్ మంచం రెండు చిన్న మంచాలు టీవీ కూడా మట్టి గోడ పడడంతో వస్తువులు పూర్తిగా పగిలిపోయాయి ఈ ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు మెలకువగా ఉండడంతో ప్రాణప్రయం నుండి బయటపడ్డారు ఈ ప్రమాదంలో సుమారు 60000 రూపాయల నష్టపరిహారం జరిగిందని బాధితులు తెలిపారు ఈ సమాచారం అందుకున్న వెంటనే గ్రామపంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి , కార్యదర్శి రవీందర్ వార్డు సభ్యు లు కలిసి అక్కడకు వెళ్లి పరిశీలన చేసి చూశారు యజమానిని పరామర్శించి దెబ్బ ప్రాణాపాయ స్థితులు జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు వెంటనే గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి వార్డు సభ్యులు అందరూ గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి ఉన్నది కావున తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేపిస్తామని ఎంపీడీవో కి కంప్లైంట్ చేసి నష్టపరిహారం వచ్చేటట్టు చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు ప్రస్తుతం తాత్కాలికంగా వేరే షెడ్డు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు అదేవిధంగా ఆ చుట్టుపక్కల ఇంక కొంత మంది ఇల్లు శిధిలావస్థలో చేరుకొని ఉండడంతో వాటిని పరిశీలించి వారితో మాట్లాడటం జరిగింది శిథిలావస్థకు వచ్చిన ఇండ్లలో ఉండకూడదని కార్యదర్శి రవీందర్ అన్నారు శిథిలావస్థలో ఉన్న ఇంటి యజమానులకు హెచ్చరిక జారీ చేశారు శిథిలావస్థలో ఇండ్లు ఉన్న వారు కావిరి పార్వతి సునార్కని సడవలి గోగు మల్లయ్య జనగం లక్ష్మి ఇండ్లను సందర్శించారు ప్రమాదకరంగా ఉన్న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి వేరే షెడ్డు ఏర్పాటు చేసుకోవాలని ఆ ఇంటి యజమానులకు తెలియజేశారు వీరికి సాధ్యమైనంత వరకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్టుగా పై అధికారులకు తెలియజేస్తామని చెప్పారు

# 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన పోదేం వీరయ్య





### సర్దార్ జలగం వెంగళరావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

మన దునియా, వాజేడు, ఆగస్టు15

భారతదేశ 8వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భద్రాచలం నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో సర్దార్ జలగం వెంగళరావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు పోదేం వీరయ్య జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వీరయ్య గారు దేశ ప్రజలకు 80వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే స్తూ స్వతంత్రయ సమరయోధుల త్యాగాలని స్మరించుకోవడం ప్రతి భారతీయుడు బాధ్యతని పేర్కొన్నారు దేశ ఐక్యత సమగ్రత ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మ నపల్లి ఆదినారాయణ ,అడ బాల వెంకటేశ్వరరావు తమ్మల్ల వెంకటేశ్వరరావు,బంధం శ్రీనివాస్ గౌడ్ ,గొల్లపూడి వరుణ్, శీలం రామ్మోహన్ రెడ్డి,కాపుల శ్రీను, భద్రాచలం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్, చేంచు సుబ్బారావు ,సున్నం భూలక్ష్మి జగ్గ కుమారి, సున్నం ఈశ్వరమ్మ అశోక్ ,ఇంటుక్ శ్రీనివాస్ ,సింగ్ ,మాధవరావు, గానుగ రమణ ,ఎస్ కే అక్బర్, కొండ సతీష్ ముత్యాల సాయి భార్గవ్ ,శెట్టి జయమ్మ, మహిళా కాంగ్రెస్ బంధాల సరిత, పద్మప్రియ, సేవాదల అశోక్ బత్తుల సాంబయ్య, జగ్గ పుల్లయ్య ,హలీం, నాయుడు బసవరాజు, శేషు సుంకరి ,సతీష్, నరేష్, అనిల్, కిరణ్ కుమార్, లక్ష్మయ్య ,మున్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధి మరియు అభిమానులు పాల్గొన్నారు



# 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాల పంపిణీ

మన దునియా,గోదావరిఖని: ఆగస్టు 15

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని యూట్యూబ్ కళాకారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వం, దేశభక్తికి ప్రతీకగా ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను చాటిచెప్పేలా జాతీయ జెండాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "దేశభక్తితో ప్రతి ఒక్కరూ ఒక్కటై, ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరేద్దాం. దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, కొమ్మ కుమార్ యాదవ్, పూరెల్లి గురుమూర్తి, కొల్లూరి ప్రసాద్, దామెర శంకర్, కన్నం రమేష్, శ్రీకాంత్, కుమార్ పటేల్, మహేష్ తదితర గోదావరిఖని యూట్యూబ్ కళాకారులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**మన దునియా,ములుగు జిల్లా:ఆగస్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి. హెచ్. మహేందర్, స్థానిక సంస్థలు జి. సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మన దునియా,గోదావరిఖని: ఆగస్టు 15**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని స్థానిక గాంధీ నగర్ లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని అయినా ఇప్పటివరకు దాని ఫలాలు పేదల వరకు చేరడం లేదని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు తెలుగుదేశం పార్టీ చేసిన సేవలను ప్రజలు మర్చిపోరని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతంగా తయారవుతుందని తెలియజేస్తూ ప్రజలందరికీ 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘపు రాజు, గుండెబోయిన ఓదెలు యాదవ్,చిటికెల రాజలింగం వేముల సంపత్,ఎండి ఆజాం,వడ్డేపల్లి నారాయణ, మంచికట్ల రాజేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు అనంతరం వివిధ కాలనీలో




జిఎం ఆఫీస్ కాలనీలో పెద్దపల్లి సత్యనారాయణ చౌరస్తాలోని జెండాను గుండెబోయిన ఓదెలు యాదవ్,బస్టాండ్ కాలనీ లోని జెండాను చిటికెల రాజలింగం పవర్ హౌస్ కాలనీలోని జెండాను సంగేపు రాజు 2 వ గనిలోని జెండాను వేముల సంపత్, 1వ గనిలోని జెండాను పెద్దపల్లి సత్యనారాయణ 8 వ కాలనీ లో చెవ్వ మల్లయ్య జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలందరికీ 80 వస్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.





**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా:ఆగస్టు 15**

భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని, వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సేవకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరంగా వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఏవో ఫర్హానా, ఆర్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ ఆన్‌లైన్ కోచింగ్ ఇప్పిస్తాం: మోదీ



**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 15**

పేద విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ ఆన్‌లైన్ కోచింగ్ ఇప్పిస్తాం: మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు యువతే కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2014కు ముందు దేశంలో కేవలం 400 మెడికల్ సీట్లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం వాటిని 800కి పెంచామని తెలిపారు. దేశానికి యువతే అతిపెద్ద శక్తి అని, వారే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత కోచింగ్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో 350కి పైగా విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయని కూడా ఆయన తెలిపారు.

## 80వ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాజేడు మండలంలో గ్రామ గ్రామాన రెపరెపలాడిన త్రివర్ణ పథకం

**మన దునియా, వాజేడు, ఆగస్ట్ 15**

ములుగు జిల్లా వాజేడు మండలం చంద్రుపట్ల స్కూల్ గంగారం స్కూల్ చంద్రు పట్ల గ్రామపంచాయతీ లో చందుపట్ల అంగన్వాడి స్కూల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఎంతో సందడిగా 80వస్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు స్కూలు పిల్లలతో ఆటపాటలతో వందేమాతరం నినాదంతో మారుమ్రోగిన వి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే ఈ జెండా యొక్క ఆవిష్కరణ అని ఈ జెండా వెనకాల ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు కూడా లు ఉన్నాయని ఆ రోజు ప్రాణ త్యాగాల ఫలితమే ఈరోజు స్వచ్ఛమైన స్వతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని ఆనాటి తెల్లదొరలను తరిమికొట్టిన ఝాన్సీ లక్ష్మీబాయి సర్దార్ వల్లభాయ్ పటేల్ మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ ఎందరో మహనీయులు పోరాడి తెచ్చిన ఫలితమే మనం ఈరోజు ఈ త్రివర్ణ పతాకం కింద ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము అని పల్లె పల్లెలు సంబరాలు జరుపుకుంటున్నారు

## కవ్వాల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జన్నారం ,ఆగస్టు15.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలి

**గీత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి: కల్లుగీత కార్మిక సంఘం**



**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;ఆగస్టు15:**



ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికుల సొసైటీలను వెంటనే పునరుద్ధరించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజే యాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ, రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో అమరుల యాదిలో నిర్వహించిన గీతన్నల చైతన్య యాత్ర సభలో వారు మాట్లాడారు. తరతరాలుగా ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లో కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూ జీవనం సాగిస్తున్న గీత కార్మికుల సొసైటీలను రద్దు చేయడంతో ఉపాధి కోల్పోయారని తెలిపారు. వృత్తిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సొసైటీలు రద్దైన కారణంగా గీత కార్మికులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేసిన గీత కార్మిక సొసైటీలను పునరుద్ధరించడంతో పాటు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు.గ్రామాల్లో బెల్ట్‌షాపులు విపరీతంగా పెరగడం వల్ల మద్యం వినియోగం పెరిగి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినడంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా కృంగిపోతున్నాయని నాయకులు అన్నారు. ప్రకృతి పానీయమైన కల్లును ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన పానీయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు కల్లును ప్రోత్సహించాలని, జీవో 560 ప్రకారం ప్రతి గీత కార్మిక సొసైటీకి చెట్ల పెంపకం కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే చెట్లను పెద్ద ఎత్తున పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో రద్దయిన కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించి గీత కార్మికులకు ఉపాధి, సంక్షేమం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నిరించజుచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

# ముఖ్యమంత్రి పర్యటనకు ములుగు సర్వాంగ సుందరం





**ముస్తాబైన మేడారం.. మెరిసిపోతున్న పైలాన్, నూతన కలెక్టరేట్**

**రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు నుంచి శ్రీకారం**

**రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు పైలాన్.. రూ.63.50 కోట్ల నూతన కలెక్టరేట్ ప్రారంభం**

**ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**మన దునియా,ములుగు జిల్లా,మేడారం:ఆగస్టు 15**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న మేడారం, ములుగు ప్రాంతాల్లో జరుగుతున్న తుది ఏర్పాట్లను శనివారం మంత్రి సీతక్క,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి పరిశీలించారు.ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్, గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పైలాన్, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అభివృద్ధి పనుల పైలాన్ ప్రాంతాలను, మేడారం వనదేవతల ప్రాంగణం, హెలిప్యాడ్, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గాలు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రాంతం, ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

**మేడారంలో ప్రత్యేక ఏర్పాట్లు**

ముఖ్యమంత్రి మేడారం చేరుకునే హెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు హెలిప్యాడ్ నుంచి సమ్మక్క--సారలమ్మ వనదేవతల ప్రాంగణం వరకు రహదారులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజలు, మొక్కులు సమర్పించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులతో సమన్వయం చేసుకొని ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు.వనదేవతల ప్రాంగణంలో బారికేడింగ్, క్యూలైన్లు, వీఐపీ, వీవీఐపీ ఏర్పాట్లు, భద్రతా సిబ్బంది నియామకం, అత్యవసర మార్గాలు, విద్యుత్, తాగునీటి సదుపాయాలను సిద్ధం చేశారు. ప్రాంగణంలో మిగిలిన నిర్మాణ వ్యర్థాలు, గ్రానైట్ రాళ్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ల్యాండ్ స్కేపింగ్, మొక్కలు, పూలతో సుందరీకరణ పనులు చేపట్టి వనదేవతల ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేశారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కూర్చునే సదుపాయం, తాగునీరు, వైద్య సహాయం తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు వేదిక**

రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్యమంత్రి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు.రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ కార్యక్రమానికి గుర్తుగా ములుగు గట్టమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ పైలాన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పైలాన్ పరిసరాల్లో పారిశుధ్యం, విద్యుత్, అలంకరణ, భద్రత, వీఐపీ రాకపోకలు, పార్కింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 2,145 రహదారులను 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసే కార్యక్రమానికి ఈ పైలాన్ ప్రతీకగా నిలవనుందని పేర్కొన్నారు. ములుగు నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం రాష్ట్ర గ్రామీణ రవాణా వ్యవస్థకు మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు.

**రూ.63.50 కోట్లతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం**

ములుగు జిల్లా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలను ఒకేచోట అందించే లక్ష్యంతో రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు.నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, స్టేట్ ఛాంబర్, వివిధ శాఖల కార్యాలయాలు, విద్యుత్, జనరేటర్ సదుపాయం, తాగునీరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో పారిశుధ్యం, సుందరీకరణ, ల్యాండ్ స్కేపింగ్, విద్యుత్ దీపాల అలంకరణతో పాటు ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయడంతో నూతన కలెక్టరేట్ కార్యాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.నూతన కలెక్టరేట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రాకపోకలకు ప్రత్యేక మార్గాలు, వీఐపీ వాహనాల పార్కింగ్, ప్రజలు, అధికారులు కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు, బారికేడింగ్, పోలీస్ బందోబస్తు, అగ్నిమాపక, వైద్య బృందాలు, అంబులెన్స్ తదితర అత్యవసర సేవలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారు.అదేవిధంగా జిల్లాలో చేపట్టిన రూ.868 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను సూచించే నూతన కలెక్టరేట్ పైలాన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో పైలాన్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. పైలాన్ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

**డిగ్రీ కళాశాల హెలిప్యాడ్ సిద్ధం**

మేడారం పర్యటన అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకోనున్న నేపథ్యంలో హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్, వైద్య బృందాలు, వీఐపీ వాహనాలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. హెలిప్యాడ్ నుంచి గట్టమ్మ పైలాన్, నూతన కలెక్టరేట్ వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ప్రతి అధికారి తమకు అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహనతో ఉండాలని, చివరి నిమిషంలో ఏ సమస్య తలెత్తినా సమయస్ఫూర్తితో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎక్కడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ వ్యవస్థలు సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలకు ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్**

నిర్ణీత పర్యటన షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు మేడారం చేరుకుంటారు. అక్కడి నుంచి సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయానికి చేరుకొని మధ్యాహ్నం 1.40 గంటల నుంచి 1.50 గంటల వరకు వనదేవతలను దర్శించుకుంటారు.అనంతరం వనదేవతల ప్రాంగణం వేదికగా చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు.మేడారం కార్యక్రమాల అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి గట్టమ్మ ఆలయ సమీపంలో రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి గుర్తుగా ఏర్పాటు చేసిన పైలాన్ వద్దకు చేరుకొని మధ్యాహ్నం 2.30 గంటలకు పైలాన్‌ను ఆవిష్కరిస్తారు.అనంతరం మధ్యాహ్నం 2.40 గంటలకు రూ.868 కోట్ల అభివృద్ధి పనులను సూచించే పైలాన్‌ను ప్రారంభించి, రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారు. కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్ నుంచి హనుమకొండ జిల్లా పరకాల పర్యటనకు బయలుదేరుతారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అధికారులు, పోలీస్ శాఖ, వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో పర్యటనను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వస్సల్ టోప్పో, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఏటూరు నాగారం ఎఎస్పీ మనన్ భట్,అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి,స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పడిక్కల్ సూపర్ సెంచరీ.. గాలే టెస్టులో ముగిసిన తొలి రోజు ఆట

**శ్రీలంకతో తొలి టెస్టులో సెంచరీతో మెరిసిన దేవదత్ పడిక్కల్**

**కండరాల నొప్పితో 77 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన కేఎల్ రాహుల్**

**తొలి రోజు ఆట ముగిసేసరికి 2 వికెట్లకు 288 పరుగులు చేసిన భారత్**

**వెలుతురు లేమి, వర్షం కారణంగా ముందుగానే ముగిసిన తొలి రోజు ఆట**



శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అద్భుత శతకంతో కదం తొక్కాడు. దాదాపు రెండేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వచ్చిన పడిక్కల్ (131 నాటౌట్), తన కెరీర్‌లో తొలి సెంచరీని నమోదు చేశాడు. అతనికి తోడు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ (77 రిటైర్డ్ హర్ట్) కూడా రాణించడంతో, శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. వెలుతురు లేమి, వర్షం కారణంగా ఆటను ముందుగానే నిలిపివేసే సమయానికి టీమిండియా 73 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది.గాలే అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (32), కేఎల్ రాహుల్ శుభారంభం అందించారు. అయితే, జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్, రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, తీవ్రమైన కండరాల నొప్పితో కేఎల్ రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. గాయపడిన సాయి సుదర్శన్ స్థానంలో జట్టులోకి వచ్చిన పడిక్కల్, లభించిన అవకాశాన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. క్రీజును చక్కగా ఉపయోగించుకుంటూ, అద్భుతమైన ఫుట్‌వర్క్‌తో లంక బౌలర్లను ఎదుర్కొన్నాడు. ముఖ్యంగా బ్యాక్ ఫుట్‌పై ఆకట్టుకునే షాట్లు ఆడాడు. 134 బంతుల్లో తన తొలి టెస్ట్ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. 2002లో సౌరవ్ గంగూలీ తర్వాత భారత జట్టులో మూడో స్థానంలో టెస్టు శతకం సాధించిన తొలి ఎడమచేతి వాటం బ్యాటర్‌గా పడిక్కల్ రికార్డు సృష్టించాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (16) ఎక్కువసేపు నిలవలేకపోయాడు. స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో అనవసర షాట్‌కు యత్నించి మిడ్-ఆఫ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (27 నాటౌట్) తనదైన శైలిలో దూకుడుగా ఆడాడు. పడిక్కల్‌తో కలిసి అజేయంగా 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.వర్షం కారణంగా ఆట కాసేపు నిలిచిపోయినా, బ్యాటర్ల జోరు తగ్గలేదు. అయితే, వెలుతురు మందగించడంతో అంపైర్లు తొలి రోజు ఆటను 17 ఓవర్లు ముందుగానే ముగించారు. పడిక్కల్ 178 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 131 పరుగులు, పంత్ 36 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులతో క్రీజులో ఉన్నారు. రెండో రోజు ఆట 15 నిమిషాలు ముందుగా ప్రారంభం కానుండగా, భారత్ 500 పైచిలుకు స్కోరుపై కన్నేసింది.

# ఒక్క పోస్ట్.. భారత క్రికెట్‌లో ముగిసిన ఒక స్వర్ణయుగం.. ధోనీ వీడ్కోలుకు ఆరేళ్లు!

భారత క్రికెట్ చరిత్రలో అదొక మరపురాని రోజు. దేశమంతా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో మునిగి తేలుతున్న వేళ, ఒక శకం ముగిసింది. సరిగ్గా ఆరేళ్ల క్రితం 2020 ఆగస్ట్ 15న రాత్రి 7:29 గంటలకు.. భారత క్రికెట్‌ను శాసించిన, అత్యంత ప్రభావవంతమైన ఆటగాళ్లలో ఒకడైన మహేంద్ర సింగ్ ధోనీ తన 15 ఏళ్ల అద్భుతమైన అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. ఎలాంటి మీడియా సమావేశం లేదు, సుదీర్ఘ ప్రసంగాలు లేవు, ఆర్భాటాలు అసలే లేవు. తనకు మాత్రమే సాధ్యమైన రీతిలో అత్యంత నిశ్శబ్దంగా ధోనీ ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించాడు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో, తన క్రికెట్ ప్రయాణంలోని మధురమైన చిత్రాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నాడు. ఆ వీడియో నేపథ్యంలోని 'మై పల్ దో పల్ కా షాయర్ హూన్' అనే ముకేశ్ పాట, అతని వీడ్కోలు భావనకు అద్దం పట్టింది. "ఇన్నాళ్లు మీరు చూపిన ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. ఈ రోజు రాత్రి 7:29 గంటల నుంచి నన్ను రిటైర్ అయిన వ్యక్తిగా పరిగణించండి" అని క్లుప్తంగా రాసుకొచ్చాడు. అంతే.. ఒక్క పోస్ట్‌తో భారత క్రికెట్‌లో ఒక స్వర్ణయుగం ముగిసిపోయింది. నాయకత్వానికి కొత్త అర్థం చెప్పిన, ఒత్తిడిలో మ్యాచ్‌లను ముగించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న ఒక గొప్ప యోధుడు మైదానం నుంచి అలా నిష్క్రమించాడు. 2004లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ధోనీ, ఆ తర్వాత చరిత్ర సృష్టించాడు. మూడు ప్రధాన ఐసీసీ ట్రోఫీలు (టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ) గెలిచిన ప్రపంచంలోని ఏకైక కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. 2007లో తొలి టీ20 ప్రపంచకప్‌ను యువ జట్టుతో గెలిచి సంచలనం సృష్టించాడు. ఆ తర్వాత 2011లో వాంఖడే స్టేడియంలో సిక్సర్‌తో వన్డే ప్రపంచకప్‌ను అందించి భారతీయుల 28 ఏళ్ల నిరీక్షణకు తెరదించాడు. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలుపుతో అతని కెప్టెన్సీ ప్రస్థానం పరిపూర్ణమైంది.ఆటగాడిగానూ ధోనీ గణాంకాలు అద్భుతం. 350 వన్డేల్లో 10,773 పరుగులు, 90 టెస్టుల్లో 4,876 పరుగులు చేశాడు. 98 టీ20 మ్యాచ్‌లలోనూ భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. వికెట్ల వెనుక అతడి చురుకుదనానికి 829 అంతర్జాతీయ డిస్మిసల్స్ నిదర్శనం. ప్రపంచంలోని గొప్ప వికెట్ కీపర్-బ్యాటర్లలో ఒకరిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఆడిన మ్యాచే మహీ చివరి అంతర్జాతీయ మ్యాచ్.అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినా, క్రికెట్‌కు మాత్రం దూరం కాలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టుకు నాయకుడిగా కొనసాగుతూ, ఆ జట్టుకు ఐదుసార్లు టైటిల్స్ అందించాడు. 2023లో కూడా సీఎస్‌కేను ఛాంపియన్‌గా నిలబెట్టడం ధోనీ నాయకత్వ పటిమకు నిదర్శనం. ధోనీ వారసత్వం కేవలం ట్రోఫీలు, పరుగులకు మాత్రమే పరిమితం కాదు. ఎంతటి ఒత్తిడిలోనైనా ప్రశాంతంగా ఉంటూ నిర్ణయాలు తీసుకోవడం అతని ప్రత్యేకత. అందుకే అభిమానులు ముద్దుగా 'కెప్టెన్ కూల్' అని పిలుచుకుంటారు. ఆరేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆగస్ట్ 15న రాత్రి 7:29 గంటలు అయిందంటే కోట్లాది మంది అభిమానుల గుండెల్లో మహీ జ్ఞాపకాలు మెదులుతూనే ఉంటాయి.





## 600వ టెస్టు: సెంచరీతో మెరిసిన పడిక్కల్.. తొలి రోజు భారత్ జోరు



శ్రీలంక పర్యటనలో భాగంగా గాలె వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు తొలి రోజే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (107 బ్యాటింగ్) అద్భుత శతకంతో కదం తొక్కగా, సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ (77) అర్ధశతకంతో రాణించాడు. వీరిద్దరి నిలకడైన ఆటతో, మూడో సెషన్ కొనసాగుతుండగా భారత్ 2 వికెట్ల నష్టానికి 239 పరుగులతో పటిష్ఠ స్థితిలో నిలిచింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియాకు ఆరంభంలోనే చిన్న షాక్ తగిలింది. దూకుడుగా ఆడిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ (32) దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఈ జోడీ లంక బౌలర్లను ఓపికగా ఎదుర్కొంటూ రెండో వికెట్‌కు 150 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. అయితే, 77 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కేఎల్ రాహుల్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడటం భారత్‌ను కాస్త నిరాశపరిచింది.రాహుల్ వెనుదిరిగినా పడిక్కల్ ఏమాత్రం ఒత్తిడికి గురికాలేదు. తన సహజ శైలిలో ఆడుతూ లంక బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. మధ్యలో వర్షం కారణంగా ఆటకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, అతని ఏకాగ్రతను దెబ్బతీయలేకపోయింది. అద్భుతమైన షాట్లతో అలరించిన పడిక్కల్, 147 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.ఇక, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (16) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ప్రస్తుతం పడిక్కల్‌కు తోడుగా రిషభ్ పంత్ (3) క్రీజులో ఉన్నాడు. లంక బౌలర్లలో జయసూర్యకు ఒక వికెట్ దక్కింది. తొలి రోజు ఆటలో భారత్ పూర్తి ఆధిక్యం కనబరచడంతో, భారీ స్కోరు చేసే దిశగా పయనిస్తోంది.

## గాలేలో చారిత్రక టెస్టు.. లంకపై టాస్ గెలిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్

**ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా**

**భారత జట్టుకు ఇది చారిత్రక 600వ టెస్ట్ మ్యాచ్**

**ఆసియాలో 50 టెస్టులకు ఆతిథ్యమిచ్చిన తొలి వేదికగా గాలే రికార్డు**

**డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ఇది ఇరు జట్లకు కీలక సిరీస్**

భారత్, శ్రీలంక జట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా గాలే వేదికగా నేడు తొలి టెస్టు ప్రారంభమైంది. ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ పలు చారిత్రక మైలురాళ్లకు వేదికగా నిలవడం విశేషం. భారత క్రికెట్ జట్టుకు ఇది 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, ఈ ఘనత సాధించిన మూడో జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. అదే సమయంలో ఆసియా ఖండంలో 50 టెస్ట్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చిన తొలి స్టేడియంగా గాలే అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్ రికార్డులకెక్కింది.ఈ సిరీస్ ఇరు జట్లకు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలిచేందుకు అత్యంత కీలకం. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌లలో 4 విజయాలు, 4 పరాజయాలు, ఒక డ్రాతో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌పై ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఇరు జట్లు 2-0 తేడాతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాల్సి ఉంటుంది. దీంతో ఈ సిరీస్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగే అవకాశం ఉంది.టాస్ సందర్భంగా భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "మేం ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగుతున్నాం" అని తెలిపాడు. శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా మాట్లాడుతూ.. "టాస్ గెలిస్తే మేం కూడా బ్యాటింగే ఎంచుకునేవాళ్లం. ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లు, ఇద్దరు ఆల్‌రౌండర్లతో బరిలోకి దిగుతున్నాం. ఇది ఒక చారిత్రక మైదానం. ఇలాంటి మ్యాచ్‌లో కెప్టెన్‌గా వ్యవహరించడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నాడు.

జట్ల వివరాలు:

భారత్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ.

శ్రీలంక: లహిరు ఉదార, నిషాన్ మదుష్క, దినేశ్ చండిమాల్, కమిందు మెండిస్, ధనంజయ డి సిల్వా (కెప్టెన్), సోనాల్ దినుష, నిరోషన్ డిక్వెల్లా (వికెట్ కీపర్), కేశర నువంత, ప్రభాత్ జయసూర్య, లహిరు కుమార, అసిత ఫెర్నాండో.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

# తమిళనాడులో దారి తప్పిన మమ్ముట్టి.. 10 కిలోమీటర్లు దారి చూపిన అభిమాని



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి తమిళనాడులో ఒక ఊహించని అనుభవం ఎదురైంది. షూటింగ్ ముగించుకుని కేరళకు తిరిగి వెళుతున్న సమయంలో, అర్ధరాత్రి దారి తప్పిపోగా.. ఒక అభిమాని చేసిన సహాయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది.

**అసలేం జరిగిందంటే?**

కారైకుడిలో తన కొత్త సినిమా షూటింగ్ ముగించుకున్న మమ్ముట్టి, నిర్మాత ఆంటో జోసెఫ్, నటుడు రమేష్ పిషారోడి, జార్జ్, డ్రైవర్ ఉన్నితో కలిసి కారులో కేరళకు బయలుదేరారు. తెల్లవారుజామున తిరుపత్తూరు సమీపంలో వారు ప్రయాణిస్తున్న ప్రధాన రహదారిని మూసివేశారు. ప్రత్యామ్నాయ మార్గం కోసం గూగుల్ మ్యాప్స్‌పై ఆధారపడినా ఫలితం లేకపోయింది. సుమారు గంటకు పైగా వివిధ దారుల్లో ప్రయత్నించి విసిగిపోయిన వారు, చివరకు పట్టమంగళం వద్ద ఒక పెట్రోల్ బంకులో సహాయం కోసం ఆగారు.అక్కడే ఉన్న పాండియన్ అనే యువకుడు కారులో ఉన్న మమ్ముట్టిని గుర్తుపట్టాడు. వెంటనే వారి వద్దకు వెళ్లి, సహాయం చేస్తానని చెప్పాడు. అనంతరం, తన బైక్‌పై దాదాపు 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, మ్యాప్‌లో కూడా స్పష్టంగా లేని చిన్న రోడ్లు, సందుల గుండా వారిని ప్రధాన రహదారిపైకి చేర్చాడు. దారి పొడవునా మమ్ముట్టి, పాండియన్‌ను "మన స్నేహితుడు" అని పిలుస్తూ, సరదాగా పాటలు పాడుతూ కనిపించారు.

**అభిమానికి మర్చిపోలేని గిఫ్ట్**

గమ్యం చేరాక, నటుడు రమేశ్ పిషారోడి సరదాగా, "నువ్వు మమ్ముట్టికి దారి చూపానని చెబితే ఎవరూ నమ్మరు" అని పాండియన్‌తో అన్నారు. ఇది విన్న మమ్ముట్టి వెంటనే కారు దిగారు. పాండియన్ ఫోన్ తీసుకుని, తమ ఇద్దరినీ కలిపి ఒక ఫోటో తీయమని పిషారోడికి చెప్పారు. అనంతరం పాండియన్‌ను ఆలింగనం చేసుకుని, అతని పేరు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను, వివరాలను నిర్మాత ఆంటో జోసెఫ్ సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం మమ్ముట్టి కంపెనీ నిర్మాణంలో, నితీష్ సహదేవన్ దర్శకత్వంలో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటోంది.

# బిగ్‌బాస్ 10: ఈసారి 'దశావతారం'.. ఆటే ఒక సవాల్!

- త్వరలో ప్రారంభం కానున్న బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10
- హోస్ట్‌గా మరోసారి అక్కినేని నాగార్జున
- 'దశావతారం' థీమ్‌తో పదింతల డ్రామా, సర్‌ప్రైజ్‌లు
- 'ఆటలో సవాల్ కాదు.. ఆటే సవాల్' అనే కొత్త ట్యాగ్‌లైన్
- 'అగ్నిపరీక్ష' ద్వారా సామాన్యుల ఎంపిక ప్రక్రియ

తెలుగు టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్' సరికొత్త హంగులతో పదో సీజన్‌తో సందడి చేసేందుకు సిద్ధమైంది. కింగ్ అక్కినేని నాగార్జున మరోసారి హోస్ట్‌గా వ్యవహరించనున్న ఈ సీజన్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈసారి షో మునుపటి కంటే భిన్నంగా, మరింత ఉత్కంఠభరితంగా ఉండబోతోందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ సీజన్ గురించి నాగార్జున మాట్లాడుతూ, ఇది నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని, వెరైటీ, సర్‌ప్రైజ్‌లు, డ్రామా, సవాళ్లు పదింతలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఈ సీజన్‌ను 'దశావతారం'గా అభివర్ణించిన ఆయన, ప్రతి వారం బిగ్‌బాస్ ఒక కొత్త అవతారం ఎత్తుతాడని, ఇది కంటెస్టెంట్లకు ఊహించని మలుపులను ఇస్తుందని అన్నారు. దీనికి తగ్గట్టుగానే "ఆటలో సవాల్ కాదు.. ఆటే సవాల్" అనే కొత్త ట్యాగ్‌లైన్‌ను విడుదల చేశారు. ఈ ట్యాగ్‌లైన్ షో స్వరూపాన్నే మార్చేలా ఉందనిపిస్తోంది.ప్రస్తుతం కంటెస్టెంట్ల ఎంపిక ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కొంతమంది సినీ, టీవీ నటీనటులను నేరుగా ఎంపిక చేయగా, సామాన్య ప్రజల కోసం 'అగ్నిపరీక్ష' పేరుతో ప్రత్యేక ఆడిషన్లు నిర్వహిస్తున్నారు. ఈ అగ్నిపరీక్షకు న్యాయనిర్ణేతలుగా బిగ్‌బాస్ మాజీ కంటెస్టెంట్లు అయిన నవదీప్, బిందు మాధవి, అభిజీత్‌లు వ్యవహరిస్తున్నారు. వీరి పర్యవేక్షణలో సామాన్యుల నుంచి తుది జాబితాను ఖరారు చేయనున్నారు.అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని, బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానుందని సమాచారం. సరికొత్త థీమ్, ఆసక్తికరమైన కంటెస్టెంట్లతో ఈ పదో సీజన్ ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందో చూడాలి.





# వంటల షోకు హోస్ట్‌గా సమంత.. 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్'తో సందడి!

స్టార్ హీరోయిన్ సమంత సరికొత్త అవతారంలో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రముఖ వంటల రియాలిటీ షో 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్' తమిళ వెర్షన్‌కు ఆమె వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమం ప్రముఖ ఓటీటీ వేదిక 'సోనీలివ్' తమిళ్‌లో ప్రసారం కానుంది. ఈ విషయాన్ని సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా శనివారం అధికారికంగా ప్రకటిస్తూ, షోకు సంబంధించిన ప్రోమో వీడియోను విడుదల చేసింది.బనిజయ్ ఆసియా సంస్థ నిర్మిస్తున్న ఈ షోలో తమిళ చలనచిత్ర, టెలివిజన్ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పోటీపడనున్నారు. నిత్యం షూటింగ్‌లతో బిజీగా ఉండే ఈ సెలబ్రిటీలు, వంటగదిలో ఎదురయ్యే క్లిష్టమైన సవాళ్లను ఎలా అధిగమిస్తారనేది ఆసక్తికరంగా మారనుంది. అనేక మలుపులతో సాగే ఈ పోటీలో, తమ వంటకాలతో న్యాయనిర్ణేతలను మెప్పించి విజేతగా నిలవాల్సి ఉంటుంది. ఈ షో ప్రసార తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.ఈ కొత్త బాధ్యతపై సమంత స్పందిస్తూ, "నేను ఇప్పటివరకు ఇలాంటి భిన్నమైన షో చేయలేదు, అందుకే ఈ అవకాశం రాగానే వెంటనే అంగీకరించాను. ఈ షో ద్వారా సెలబ్రిటీల సరికొత్త కోణాన్ని చూడవచ్చు. వారు చేసే పొరపాట్లు, తీసుకునే రిస్కులు ప్రేక్షకులకు చాలా ఆసక్తికరంగా అనిపిస్తాయి" అని తెలిపారు. గతంలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి వెబ్ సిరీస్‌లతో ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించిన సమంత, ఒక రియాలిటీ షోకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# విభిన్న కథతో శ్రీవిష్ణు.. 'కామ్రేడ్ కళ్యాణ్' విడుదల తేదీ ఫిక్స్

విలక్షణ కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల తేదీని చిత్రబృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 9న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపింది.ఈ విషయాన్ని శ్రీవిష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. "కామ్రేడ్స్! అక్టోబర్ 9న థియేటర్లలో మన 'కామ్రేడ్ కళ్యాణ్'తో 'లాల్ సలాం' చెబుదాం" అంటూ విడుదల తేదీ పోస్టర్‌ను షేర్ చేశారు. జనక్‌రామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి పతాకంపై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. 1992 నాటి ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా కథ సాగనుంది. శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌తో పాటు సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, మలయాళ నటుడు షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఇప్పటికే 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా నుంచి జూన్‌లో విడుదలైన 'ఒరియా పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ గీతాన్ని సిద్ శ్రీరామ్ ఆలపించగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఈ చిత్రానికి సాయిశ్రీరామ్ సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com